# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 జనవరి 5, 2015

సాహితీవేత, సినిమా మాటల రచయిత గణేష్ పాత్రో మృతిపట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ఇది కథ కాదు, మరో చరిత్ర సినిమాల నుంచి మొన్నటి సీతమ్మ వాకిట్లో సిరిమల్లే చెట్టు దాకా అనేక మంచి చిత్రాల విజయం వెనుక పాత్రో మాటల రచన వుందని సిఎం అన్నారు. పాత్రో రాసిన మాటలు, కుటుంబ వ్యవస్థలోని బంధాలకు, ఆత్మీయ భావనలకు అద్దం పట్టాయని కేసిఆర్ అన్నారు. పాత్రో మృతి సినిమా రంగానికి, సాహితీ లోకానికి లోటు అని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం